# మధురస్మృతులు

మాసపత్రిక

పేజీలు : 28

ప్రత్యేక అనుబంధం

జులై 2026



## 39 వసంతాలు ప్రజాసేవకే అంకితమై
## రక్తదానంతో వెలుగులు నింపిన
## ప్రాణదాత , ట్రెస్సా, టీజీవో, తెలంగాణ ఉద్యమ నేత
## తహశీల్దార్ శ్రీ బక్క శ్రీనివాస్



పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి
తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా
అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న మా నాన్న గారు శ్రీ బక్క శ్రీనివాసులు గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ...
కుమారుడు : బి.మణిదీప్-బిటెక్
Software Engineer, Bangalore
కూతురు-అల్లుడు
శ్రీమతి హర్షశ్రీ బిటెక్ - జి.వి.ఆశిష్, బిటెక్
CO Founder and CEO creative square Project Management
Consultance Pvt Ltd. Hyd and Bangalore



# పర్సనల్ లుక్



**పూర్తి పేరు :** బక్క శ్రీనివాసులు

**పుట్టిన తేది:** 05.09.1965

**స్వస్థలం :** జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా

**తల్లిదండ్రులు :** బక్క సరస్వతమ్మ-చిదంబరయ్య

**విద్యార్హతలు :** బిఎస్సీ, ఐఆర్‌పిఎం

**ఉద్యోగబాధ్యతలు :** తహశీల్దార్, కోస్గి, మహబూబ్‌నగర్ జిల్లా

**భార్య పేరు :** శ్రీమతి సత్యలక్ష్మి- ఎంఎ

**వివాహం :** 23-3-1994

**అత్తమామలు :** పద్మావతి-లక్ష్మయ్య

**కుటుంబం :** కుమార్తె : శ్రీమతి హర్షశ్రీ బిటెక్-

**అల్లుడు :** జి.వి.ఆశిష్ Masters in communication Management (NICMAR)

**కుమారుడు :** బి.మణిదీప్-బిటెక్

**ఇంటి దైవం :** బొంతపల్లి వీరభద్రస్వామి

**ఇష్టదైవం :** వెంకటేశ్వరస్వామి

**ఆత్మీయ మిత్రులు :** రాజశేఖర్-ఎన్ఐసి సైంటిస్ట్,
నీలం సురేష్-ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్,
నందం చంద్రశేఖర్-బ్యాంకు మేనేజర్,
చవ్వా విజయ్‌కుమార్- సాఫ్ట్‌వేర్ కన్సల్టెన్సీ యూఎస్ఏ,
దత్తుకుమార్-వ్యాపారం, ప్రభాకర్ అడ్వకేట్, Dr.నరేష్Agriculture Scientist

**అభిమానించే అధికారులు :** రోనాల్డ్ రోస్-ఐఎఎస్,
పురుషోత్తంరెడ్డి ఐఎఎస్, రాంకిషన్ రిటైర్డ్ జేసి,
కోయశ్రీహర్ష ఐఎఎస్, కలెక్టర్

**ఎదుటి వారిలో నచ్చని అంశం :** నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయమని ఇబ్బంది పెట్టడం

**విజయాలకు కారణం :** నిజాయితీగా, రాజీపడకుండా బాధ్యతలు నిర్వర్తించడం, కలెక్టర్, ఉన్నతాధికారుల లక్ష్యాలు నిర్ణీత సమయంలో నెరవేర్చడం.


**ఖాళీ సమయాలలో :** సంఘపరమైన, సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం

**అభిమానగాయకులు :** ఘంటశాల, బాలసుబ్రమణ్యం

**స్థిరనివాసం :** విష్ణు అపార్ట్‌మెంట్స్, స్టేషన్‌రోడ్, మహబూబ్‌నగర్, సెల్: 9000101009

**స్ఫూర్తిదాతలు :** తల్లిదండ్రులు, సహధర్మచారిణి

# పదవీ విరమణ శుభాకాంక్షలు



## శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి

**తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా**

అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి తన ఉద్యోగ ధర్మంలో ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపి , నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేసి పిలిస్తే పలికే అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న శ్రీ బక్క శ్రీనివాసులు గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తూ...

*BEST COMPLIMENTS FROM*

**SAMSKAR VIDYALAYA**

**Santhinagar Colony, Marlu, Mahabubnagar**

**SHISHU VIKAS GRAMMAR SCHOOL**

**Vigneshwara Colony, Marlu, Mahabubnagar**



**బొడ్డు మల్లేష్**

కరస్పాండెంట్

# ఉత్తమ అవార్డుల గ్రహీత, ట్రెస్సా,టిజివో నేత తహశీల్దార్ బక్క శ్రీనివాసులు పదవీ విరమణ

## అటవీశాఖ, రెవెన్యూలకు 39 వసంతాలు సేవలు



ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన ఉత్తమ అధికారి, తహశీల్దార్ బక్క శ్రీనివాసులు రెవెన్యూ, అటవీశాఖలకు నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘ సేవలు అందించారు. వీరు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించుకున్నారు. అటవీశాఖలో టైపిస్టుగా ఉద్యోగజీవితం ప్రారంభించిన వీరు శాఖాపరమైన బదిలీని రెవెన్యూకు పొంది టైపిస్ట్ నుండి అంచెలంచెలుగా తహశీల్దార్ హెూదాకు ఎదిగారు. నిజాయితీ, క్రమశిక్షణతో పాటు రాజీపడకుండా జీవితాన్ని గడపాలనే లక్ష్యానికి అనుగుణంగా తన ఉద్యోగబాధ్యతలను కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి హెూదా కలిగిన అధికారుల వద్ద కూడా కొనసాగించి ఉత్తమ అధికారిగా పేరు గడించారు. పనిచేసిన ప్రతీ చోట అధికారులు అప్పగించిన బాధ్యతలను తు.చ తప్పకుండా అమలుపరిచి తమ సమర్థతను చాటుకున్నారు. వీరు తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో ప్రశంసనీయంగా నిర్వర్తించి ప్రజలకు తమ పరిధిలో నిస్వార్థమైన సేవలను శక్తిమేరకు అందించారు. ప్రతీ విభాగంలో వీరి సేవలను గుర్తించిన అధికారులు వీరికి సేవలకు ప్రతిఫలంగా అవార్డులను ఇచ్చి అభినందించడంతో అవి 50కి పైగా చేరి జిల్లాలోనే అవార్డుల అత్యధికంగా అందుకున్న అధికారిగా నిలిచారు. టైపిస్టుగా ఉద్యోగ జీవితం ఆరంభించిన వీరు అటవీశాఖలో 3 ఏళ్లు, రెవెన్యూ శాఖలో 36 ఏళ్లకు పైగా విశిష్టసేవలందించారు. అంతేగాక రెవెన్యూలోని గ్రౌండ్ వాటర్‌లో 3 ఏళ్లు, భీమా ప్రాజెక్టులో 4 ఏళ్లు, సీనియర్ అసిస్టెంట్‌గా 4 ఏళ్లు మైనార్టీ వెల్ఫేర్ విభాగంలో 4 ఏళ్లు, తహశీల్దార్‌గా ఆరున్నర ఏళ్లకు పైగా సేవలందించారు. ప్రధానంగా సమాజంలోని పౌరుల సమయం వృధా కాకుండా అందించే డిజిటల్ సేవలను దేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టగా ఈ సమయంలో ప్రతిభ కలిగిన వీరిని గుర్తించిన అధికారులు మీ సేవ పర్యవేక్షకుడిగా నిర్వహణ బాధ్యతలను వీరికి అప్పగించడంతో ఆ విభాగాన్ని ఉమ్మడి జిల్లాలో పటిష్టపరుస్తూ రాష్ట్ర స్థాయి అవార్డులను జిల్లాకు సాధించి పెట్టారు. ఇలా రెవెన్యూలో ఉద్యోగిగా, అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే తమ స్థాయి ఉద్యోగ సంఘాలైన ట్రెస్సా, టిజివోలలోను జిల్లా స్థాయి నాయకత్వ బాధ్యతలు నిర్వహించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా కృషిచేశారు. అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమంలో పూర్తిస్థాయిలో మమేకమై ఆది నుండి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు పాల్గొని అరెస్టు కాబడటమే గాక జైలు జీవితాన్ని గడిపారు. వీటితో పాటు రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సమాజంలోని ప్రజల ప్రాణాలు కాపాడే గురుతర బాధ్యతల్లో భాగంగా ఏడాదికి రెండేసి రక్తదాన శిబిరాలు నిర్వహించి ఏకంగా జాతీయ, రాష్ట్ర, స్థాయి, అనేకమైన జిల్లా అవార్డులను అందుకున్నారు. అంతేగాక జిల్లా కేంద్రంలోని సాందీపని అనాధాశ్రమం కమిటీ మెంబర్‌గా 15 ఏళ్ల పాటు వ్యవహరించి వారికి అవసరమైన అన్ని వనరులను నిరంతరం విరాళాలు సేకరించి అందిస్తూ సామాజిక సేవలను అందిస్తున్నారు. ఇక తహశీల్దార్ బాధ్యతల్లో భాగంగా 150కోట్లా రూపాయల విలువగల ప్రభుత్వ భూములను కాపాడారు. వీరి సర్వీసును విధినిర్వహణలో నిజాయితీని, సేవలను గుర్తించిన ఒక స్వచ్ఛద సంస్థ అవినీతి వ్యతిరేక, సమర్థవంతుడైన అధికారిగా ప్రశంసా పత్రం కూడా ఇచ్చి సత్కరించింది. 16 మంది కలెక్టర్లతో పనిచేసిన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. తతమ సహధర్మచారిణి సహకారంతో ఇద్దరు పిల్లలను విద్యావంతులుగా ప్రయోజకులుగా తీర్చిదిద్ది తండ్రి బాధ్యతలను నెరవేర్చారు. ఇలా అధికారిగా, రెవెన్యూ ఉద్యోగుల నేతగా, తెలంగాణ ఉద్యమకారునిగా, సామాజిక కార్యకర్తగా, అనాథల ప్రేమికుడిగా, తండ్రిగా ఆదర్శనీయమైన సేవలందించి తేది.31.07.2026 రోజున నారాయణపేట జిల్లా కోస్గి తహశీల్దార్‌గా పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా వారి జీవిత విశేషాలను ఈ సంచికలో అందిస్తున్నాము.


కుటుంబ సభ్యులతో

## తల్లిదండ్రులు -కుటుంబం

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో ఆర్యవైశ్య కుటుంబంలో 1965 సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన తహసిల్దార్ బక్క శ్రీనివాసులు జన్మించారు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ బక్క సరస్వతమ్మ చిదంబరయ్య. ఈ దంపతుల నాలుగవ కుమారుడైన వీరికి నలుగురు సోదరులు ఒక సోదరీమణి ఉన్నారు వీరిలో పెద్దన్న వెంకటేశ్వరరావు-వదిన శశికళ దంపతులు వ్యాపారంపై జడ్చర్లలో, రెండవ అన్న విజయ్ కుమార్ వదిన -అనురాధ దంపతులు వ్యాపారం పై సికింద్రాబాద్లో స్థిరపడగా,మూడో అన్న అశోక్ కుమార్-వదిన జమున దంపతులు జీవిత బీమా సంస్థలు డెవలప్మెంట్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ పొందారు. అలాగే తమ్ముడు రాజేశ్వరరావు-మరదలు వాణి దంపతులు జడ్చర్లలోనే వ్యాపారం పై స్థిరపడ్డారు. కాగా ఒకే ఒక అక్క శ్రీమతి శకుంతల-బావ రాజగోపాల్ దంపతులు ఆత్మకూరు పట్టణంలో వ్యాపారంలో స్థిర పడ్డారు. జడ్చర్ల పట్టణంలో బట్టల వ్యాపారిగా స్థిరపడ్డ తండ్రి చిదంబరయ్య నేతృత్వంలోనే తహ శీల్దార్‌తో పాటు అన్నదమ్ములందరూ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ప్రయోజకులుగా స్థిరపడ్డారు.


## విద్యాభ్యాసం అంతా జడ్చర్ల లోనే...

తహశీల్దార్ శ్రీనివాసులు విద్యాభ్యాసం పూర్తిగా జడ్చర్ల పట్టణంలోనే జరిగింది. ఈ మేరకు జడ్‌చర్ల పట్టణంలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రైవేట్ స్కూల్లో చదివారు. ఆ తర్వాత 6వ తరగతి నుండి 7వ తరగతి వరకు గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో, 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు బాదేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 1980లో ఎస్సెస్సి పూర్తి చేసుకున్నారు. అక్కడి నుండి డాక్టర్ బి.ఆర్.ఆర్



కాలేజీలో ఇంటర్మీడియట్‌లో చేరి 1981 నుండి 1985 సంవత్సరాల మధ్యకాలంలో ఇంటర్మీడియట్, బివిస్సి ఎంపీసీ డిగ్రీని పూర్తి చేసుకుని గ్రాడ్యుయేట్‌గా ఎదిగారు. అయితే వీరు డిగ్రీ కాలేజీలో చదువుతూనే తెలుగు ఇంగ్లీష్ భాషల్లో హై స్పీడ్ టైపింగ్ శిక్షణను నేర్చుకున్నారు. అనంతరం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాలో ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ పర్సనల్ మేనేజ్మెంట్ కోర్సులో పీజీ డిప్లొమా కోర్సులు పూర్తి చేసుకుని అదనపు క్వాలిఫికేషన్ పొందారు.









# వివాహం -పిల్లలు

రెవెన్యూ శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో తహశీల్దార్ శ్రీనివాసులకు,23-3-1994న జడ్చర్ల పట్టణానికి చెందిన పద్మావతి లక్ష్మయ్య దంపతుల కుమార్తె పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న సత్యలక్ష్మితో వివాహం జరిగింది. తహశీల్దార్ దంపతులకు ఇద్దరు సంతానం. వీరిలో ఒకరు కుమార్తె, మరొకరు కుమారుడు. అయితే కుమార్తె శ్రీమతి హర్ష శ్రీ బిటెక్ పూర్తి చేసుకోగా అల్లుడు జీవి ఆశిష్ బీటెక్ పూర్తి చేసుకుని బెంగళూరు నగరంలో సివిల్ ఇంజనీర్ గా కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. అలాగే కుమారుడు బి.మణిదీప్ బిటెక్ పూర్తి చేసుకుని బెంగళూరు నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.






కూతురు వివాహం సందర్భంగా



నాడు



1994లో వివాహం సందర్భంగా

నేడు



2026లో

# నాడు టైపిస్ట్ -నేడు తహసిల్దార్



డిగ్రీ తో పాటు టైపింగ్‌లో శిక్షణ అనుభవం పొందిన తహసిల్దార్ బక్క శ్రీనివాసులు ఏపీపీఎస్సీ ద్వారా వెలువడిన నోటిఫికేషన్లో పరీక్ష రాసి అర్హత సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించుకున్నారు. ఆనాడు పరీక్షకు హాజరైన వీరు రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకును సాధించారు. ఈ మేరకు వీరు 1987 ఏప్రిల్ 23వ తేదీన అచ్చంపేట ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసులో టైపిస్టుగా నియమితులై 1990 మార్చి 15వ తేదీ వరకు బాధ్యతలు నిర్వర్తించి శాఖ పరమైన బదిలీని రెవెన్యూలోకి తీసుకొని కలెక్టర్ కార్యాలయం మహబూబ్‌నగర్‌కు బదిలీపై వచ్చారు. దీంతో వీరు మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో నాలుగు నెలల పాటు పనిచేసిన అనంతరం మహబూబ్‌నగర్ లోని గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ కు 1990 జూలైలో డిప్యూటేషన్‌పై వెళ్లారు. అక్కడ 1996 మే ఆఖరి వరకు పనిచేసిన అనంతరం తిరిగి రెవెన్యూ శాఖలో అసిస్టెంట్‌గా కలెక్టరేట్‌కు బదిలీపై వచ్చారు ..ఇక్కడ 1996 జూలై నుండి 2003 సెప్టెంబర్ వరకు పనిచేశారు. 2000 సంవత్సరంలో ఆరు నెలలు కంప్యూటర్ హార్డ్‌వేర్ ప్రోగ్రామ్‌ను హైదరాబాద్‌లో తర్ఫీదు పొందారు. ఆయన సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతిని అందుకని ఆర్ఐగా మక్తల్ నియోజకవర్గం మాగనూరు ఎమ్మార్వో ఆఫీస్‌కు బదిలీపై వెళ్లి 2003 సెప్టెంబర్ నుండి 2008 జూన్ ఆఖరి వరకు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తిరిగి మహబూబ "నగర్‌లోని బీమా ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ వద్ద బాధ్యతలు చేపట్టి 2008 నుండి 2010 వరకు పనిచేసి డిప్యూటీ తహసిల్దార్ పదోన్నతిని అందుకున్నారు. ఈ హోదా లోనే మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో గల సెట్మా సీఈవో వద్ద 2012 మార్చి నుండి 2012 జూన్ వరకు పని చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆఫీస్ కి వెళ్లి 2012 జూన్ నుండి 2017 ఫిబ్రవరి వరకు పనిచేసి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసుకు బదిలీపై వెళ్లారు. అక్కడ 2017 ఫిబ్రవరి నుండి 2020 మార్చి మొదటి వారం వరకు పనిచేసి తహసిల్దార్ పదోన్నతిని అందుకున్నారు.అప్పటి నుండి (2020) తేదీ నుండి 2023 జులై 31 ఒకటో తేదీ వరకు హన్వాడ తహశీల్దారుగా, 2023 ఆగస్టు 1వ తేదీ నుండి 31 జూలై 2026 వరకు నారాయణపేట జిల్లా కోస్గి తహసీల్దారుగా బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్నారు. ఇలా వీరు అటవీశాఖలో 3 ఏళ్లు, రెవెన్యూ శాఖలో 36 ఏళ్లకు పైగా విశిష్ట సేవలందించారు. అంతేగాక రెవెన్యూలోని గ్రౌండ్ వాటర్‌లో 3 ఏళ్లు, భీమా ప్రాజెక్టులో 4 ఏళ్లు, పాలమూరు మైనార్టీ వెల్ఫేర్ విభాగంలో 4 ఏళ్లు, హన్వాడ, కోస్గి మండలాల తహశీల్దార్‌గా 6సంవత్సరాల 6నెలలు పైగా సేవలందించారు.



## పదేళ్లపాటు మీ సేవ పౌర సేవ విభాగంలో...

తహసిల్దార్ శ్రీనివాసులు తమ విధి నిర్వహణలో భాగంగా మూడేళ్ల పాటు అచ్చంపేట అటవీ శాఖ డివిజనల్ విభాగంలో పనిచేసి రెవెన్యూ డిపార్ట్మెంట్‌కు శాఖాపరమైన బదిలీని తీసుకుని మహబూబ్‌నగర్‌కు వచ్చారు. ఈ సమయంలో కొంతకాలం గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్లో సాంకేతిక విభాగానికి సంబంధించిన పనులను పర్యవేక్షించారు. అనంతరం కలెక్టరేట్‌లో గల కంప్యూటర్ సెక్షన్ విభాగం ఇన్చార్జిగా కొనసాగారు. ఈ సమయంలోనే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మీ సేవ విభాగంలో పర్యవేక్షకుడిగా బాధ్యతలు నిర్వహించారు. ముఖ్యంగా పౌరుల సమయం వృధా కాకుండా పలు రకాల పౌర సేవలను అందించి ప్రపంచంలో పేరెన్నిక గన్న సిటిజన్ సర్వీస్ మీ సేవ కొనసాగుతోంది. దీనికి ప్రత్యామ్నాయంగా మన దేశంలో, అందులోను మన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన మీసేవ సర్వీస్‌కు సంబంధించి మహబూబ్‌నగర్‌లోని మీసేవ సెక్షన్ సూపరింటెండెంట్ పర్యవేక్షించారు. ఈ సెక్షన్‌లో 2012-2018 వరకు 9 ఏళ్ల



పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో డిజిటల్ ఇండియా సర్వీస్‌లో భాగంగా అవసరమైన అన్ని రకాల సేవలను మహబూబ్‌నగర్ జిల్లాలోని పౌరులకు అందించేందుకు గాను అధికారులు అప్పగించిన బాధ్యతను సంపూర్ణంగా పూర్తిగా నిర్వర్తించారు. ఈ సమయంలోనే వీరు తన శిక్షణకు సంబంధించి డిస్పోజబుల్ అంశానికి గాను ఏకంగా 21 అవార్డులను తీసుకోవడం విశేషం. అందులో ఏకంగా జాతీయ స్థాయి అవార్డులు కూడా వీరు తీసుకోవడం ప్రత్యేకాంశం. ఈ సమయంలో ప్రజలు, అధికారులను నేరుగా కలవకుండా అవసరమయ్యే 80 నుండి 100 రకాల సేవలను ఆనాడు మీ సేవ ద్వారా అందించారు. ఈ సమయంలో వీరు జిల్లాలోని 64 మండలాలు, ఐదు డివిజన్లు,కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ, ఆర్డిఓలకు సంబంధించిన అన్ని ఆఫీసులకు సంబంధించిన కంప్యూటర్ సేవలను మీ సేవ ద్వారా అనుసంధానం చేస్తూ తన బాధ్యతలు నిర్వర్తించి అధికారవర్గాలు, ఉద్యోగవర్గాల నుండి మంచి పేరు తెచ్చుకున్నారు. వీరు ఈ విభాగంలో పనిచేసిన సమయంలో **490 మీసేవ సెంటర్లను ఉమ్మడి జిల్లాకు మంజూరు చేయడం జరిగింది. అలాగే 69 ఆధార్ సెంటర్ లను మండలాలకు కూడా కేటాయించడం జరిగింది. 460 పల్లె సమగ్ర సేవ కేంద్రాలను ఒకటేసారి ప్రారంభించడం జరిగింది.** ఉమ్మడి జిల్లాలోని 95% గ్రామాలకు వీరి పర్యవేక్షణలోనే మీసేవ సెంటర్లు మంజూరయ్యాయి. ఆనాడు ఒక్కో మీ సేవ కేంద్రాన్ని ప్రతీ 5000 జనాభాకు ఒకటి చొప్పున మంజూరు చేయడం జరిగింది. మీ సేవ అనగానే తన పేరును గుర్తుంచుకునే విధంగా ఉమ్మడి జిల్లాలో అధికారులు ప్రజల నుండి పేరు సంపాదించుకోవడం విశేషం.


# పదవీ విరమణ శుభాకాంక్షలు



అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న శ్రీ బక్క శ్రీనివాసులు గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ...

**శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి**
**తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా**

**ఎస్.హరిహరనాథ్‌రెడ్డి**
**ద్వారకామయి కన్స్‌ట్రక్షన్స్- కోస్గి**

## అత్యవసర సేవలో అందవేసిన చేయి








1990లో వరద సహాయక చర్యల్లో భాగంగా హెలికాప్టర్ ద్వారా బంగాళాఖాతం దగ్గరల్లోని లంక గ్రామాల ప్రజలకు భోజన ప్యాకెట్లు, పాలు, నీళ్ల సరఫరా కొరకు ఏర్పాటు చేయబడిన హెలిప్యాడ్ ఇన్‌ఛార్జిగా గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న సమయంలో



### హార్డ్వేర్‌లో ఆరు నెలల శిక్షణ- సిఎం నుండి అవార్డు :

తహసిల్దార్ బక్క శ్రీనివాసులు తన విధి నిర్వహణలో భాగంగా ఆరు నెలల పాటు కంప్యూటర్ హార్డ్‌వేర్ విభాగానికి సంబంధించిన శిక్షణ కూడా తీసుకోవడం జరిగింది ఈ హార్డ్వేర్ కు సంబంధించిన ఆప్టెక్ సంస్థ హైదరాబాద్‌లో శిక్షణ కూడా తీసుకోవడం జరిగింది. ఈ హార్డ్‌వేర్‌కు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం 75 మందికి రెవిన్యూ డివిజన్‌కు ఒక్కొక్కరి చొప్పున శిక్షణ ఇవ్వగా వీరు ఆనాటి సీసీఎల్ఏ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు హార్డ్‌వేర్ కు సంబంధించి ప్రజెంటేషన్ ఇచ్చి రాష్ట్రస్థాయి అవార్డులు కూడా తీసుకోవడం జరిగింది.

## వరద సహాయ సేవలు..

పాలమూరు జిల్లా కలెక్టర్‌గా ఎల్ వి. సుబ్రహ్మణ్యం గారు పని చేస్తున్న సమయంలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న బక్క శ్రీనివాసులు కలెక్టర్ గారి ఆదేశంతో 1990 ప్రాంతంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర ప్రాంతాన్ని విలయతాండవం చేసిన తుఫాన్ వరద బాధితుల సహాయార్థం నెల రోజులకు పైగా సేవలందించారు. వీరు ప్రధానంగా జిల్లాకు చెందిన ఏడు మంది ఉద్యోగులు, 16 మంది తహశీల్దార్ల బృందంతో కలిసి గుంటూరు జిల్లాకు వెళ్లి అక్కడ ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. కలెక్టర్ రాజేశ్వర్ తివారి గారి నేతృత్వంలో మరో 80 మంది జిల్లా నుండి గుంటూరు కు వచ్చి తుఫాన్ బాధితులకు సేవలు అందించారు. అందులో వీరు హెలీప్యాడ్ సెంటర్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తూ... బంగాళాఖాతంలో పరిసర ప్రాంతంలో లంక గ్రామాలకు ఆహారపదార్థాలు, నీళ్ల సరఫరా చేసి సాధారణ స్థితి వచ్చే వరకు సహాయ చర్యలలో పాల్గొన్నారు. 32 రోజులు పనిచేశారు. ఆ సమయంలో వీరి పనితీరుకు పర్యవేక్షించిన ఇండియన్ ఎర్‌ఫోర్స్ అధికారులు ప్రశంసా పత్రాన్ని అందజేసి స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం సిఫార్సు చేశారు.

## భీమా పనులు వేగవంతం

భీమా ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ విభాగానికి బదిలీపై వెళ్లిన తహశీల్దార్ బక్క శ్రీనివాసులు ప్రధానంగా భూసేకరణ పనులు వేగవంతం చేయించడం తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి కృషి చేశారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన అవార్డులను పాస్ చేసే చర్యలు తీసుకున్నారు. ఈ పనులు వేగవంతం చేసి అధికారుల నుండి అభినందనలు అందు కున్నారు.

## అంకితభావం, నిజాయితీ, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం...



కోస్గి తహసీల్దార్‌గా పదవీ విరమణ పొందుతున్న నా ఆత్మీయ మిత్రుడు బక్క శ్రీనివాసులు కి హృదయపూర్వక శుభాకాంక్షలు. కోస్గి ప్రజలకు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఆయన నిజాయితీ, నిబద్ధత, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఆదర్శ రెవెన్యూ అధికారిగా చిరస్థాయిగా గుర్తుండిపోతారు. నాకు మాత్రం ఆయన చిన్ననాటి నుంచి నాతో కలిసి పెరిగిన ఆత్మీయ మిత్రుడు. జడ్చర్ల బాదేపల్లిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ప్రారంభమైన మా స్నేహం ఐదున్నర దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా కొన సాగుతోంది. మా కుటుంబాల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం మా స్నేహాన్ని మరింత బలపరిచింది. రెవెన్యూ శాఖలో తన సుదీర్ఘ సేవాకాలంలో శ్రీను ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తూ పేదలు, రైతులు, బాధితులకు అండగా నిలిచారు. ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థల నుంచి ఎన్నో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నప్పటికీ ఆయన వినయం, సేవాభావం ఏమాత్రం మారలేదు. నా ప్రియ మిత్రుడు బక్క శ్రీనివాసులు కి విజయవంతమైన సేవా జీవితానికి హృదయపూర్వక అభిన ందనలు. ఆయనకు, వారి కుటుంబ సభ్యులందరికీ ఆయు రారోగ్యాలు, ఆనందం, ప్రశాంతత, సుఖసంతోషాలతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నా జీవితంలో స్ఫూర్తిగా నిలిచిన నా ప్రియ మిత్రుడికి హృదయపూర్వక ధన్యవా దాలు.

**నందం చంద్రశేఖర్, మేనేజర్ (పంజాబ్ నేషనల్ బ్యాంక్) స్వచ్ఛంద సామాజిక సేవకుడు**

# మైనార్టీ వెల్ఫేర్ విభాగం అధికారిగా



పాలమూరు జిల్లాలోని మైనార్టీ వెల్ఫేర్ విభాగంలో దాదాపు మూడున్నర ఏండ్ల పాటు సెక్షన్ సూపరింటెండెంట్‌గా తహసిల్దార్ బక్క శ్రీనివాసులు బాధ్యతలు నిర్వహించిన అనుభవజ్ఞులు. వీరు 2017 నుండి ఈ విభాగంలో 2020 వరకు పనిచేశారు. ఈ శాఖకు సంబంధించిన అధికా వ్యక్తిగత ఆరోపణలపై సస్పెండ్ కావడంతో వీరి ప్రతిభావంతమైన సేవలను గుర్తించిన అప్పటి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ వీరికి డిస్టిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఫుల్ అడిషనల్ ఛార్జ్ అధికారిగా నియమించారు. ఈ సమయంలో వీరు మహబూ బ్‌నగర్,నారాయణపేట జిల్లాలో పది కొత్త హాస్టల్‌ను ఏర్పాటు చేయించారు. మహబూబ్నగర్‌లో ఐదు, జడ్చర్ల,మక్తల్, నారాయణపేట, దేవరకద్ర ప్రాంతాలలో ఒక్కొక్క హాస్టల్ కు ప్రైవేట్ బిల్డింగులను సమకూర్చి విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించారు. ఈ విభాగానికి డిఆర్ఓ ఇన్చార్జిగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయి బాధ్యతలను వీరే నిర్వహించి ఏ మాత్రం ఫిర్యాదులు రాకుండా తన బాధ్యతలను కొనసాగించారు. ఇదే సమయంలో జిల్లా బీసీ వెల్ఫేర్ విభాగం ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినప్పటికీ వీరు నిరాకరించి ఇక్కడే ఉండిపోయి ఈ శాఖకు సంబంధించిన అన్ని స్థాయిలలోని సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి మేరకు కృషి చేశారు. ఇందులో భాగంగా వెల్ఫేర్ శాఖకు సంబంధించిన మూడు కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను రిలీజ్ చేయించారు. వేలాది మంది పిల్లలకు స్కాలర్ షిప్పులు, పెండింగ్ బిల్లులు విడుదల చేయించారు. ఈ శాఖకు సంబంధించిన సిబ్బంది నియామకం కూడా వీరి హయాంలోనే కేవలం మూడు నెలల కాలంలో చాలా పటిష్టవంతంగా విజయవంతంగా నిర్వహించి తన సమర్థతను చాటుకున్నారు. ఇందులో భాగంగానే వీరు దాదాపు 500 మంది టీచింగ్& నాన్ టీచింగ్ స్టాఫ్‌ను మెరిట్ ప్రాతిపదికగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చారు. వీరి ఉద్యోగ జీవితంలో ఇది ఒక పెద్ద మైలురాయి అనడంలో అతిశయోక్తి లేదు. అలాగే శాఖాపరమైన రుణాలను కూడా మైనార్టీలకు మంజూరు చేశారు. విదేశీ విద్యానిధి పథకం కింద 20లక్షల విద్యార్థి రుణాలను , వ్యాపార రుణాలను, వాహనాల రుణాలను జిల్లాలోని మైనార్టీలకు సకాలంలో ఇప్పించి శాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి తనదైన శైలిలో తీర్చిదిద్ది అధికారుల మెప్పు పొందారు. దాదాపు 4 సంవత్సరాలు అన్నీ వెల్ఫేర్ శాఖల టెండర్ల ప్రక్రియను తానే చూసేవారు.


పదవీ విరమణ శుభాకాంక్షలు



అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న శ్రీ బక్క శ్రీనివాసులు గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ...

శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి
తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా

చింతల హర్షవర్ధన్‌రెడ్డి
పోతిరెడ్డిపల్లి, కోస్గిమండలం



2025లో ఉత్తమ రక్తదాతగా రాష్ట్ర గవర్నర్ నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం



మొదటి సారిగా రక్తదానం చేస్తున్న సందర్భంగా



ఉచిత మెడికల్ ఐ క్యాంప్ నిర్వహణలో



2026లో కోస్గిలో నిర్వహించిన రక్తదాన శిబిరం

## రెడ్‌క్రాస్ సొసైటీలో ఏటేటా రక్తదాన సేవలు :-

ఒకరికి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అనే నానుడి విశేషంగా అమలుపరచిన వారిలో తహసిల్దార్ బక్క శ్రీనివాసులు ముందువరుసలో ఉన్నారు. ఈ మేరకు వీరు పాలమూరు జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీలో తాను ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వెంటనే సభ్యత్వం తీసుకొని తన వంతు సేవలందించేందుకు కృషి చేశారు. ఇందులో భాగంగా వీరు **ప్రతి ఏటా రెండు రక్తదాన శిబిరాలను క్రమం తప్పకుండా గత 15 ఏళ్ల కాలంలో నిర్వహించడం విశేషం. ఇప్పటివరకు వీరు ఏకంగా 26 రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ విభాగంలో నిర్వహించిన సేవలకు గాను వీరు ఇప్పటికే 20 అవార్డులను అందుకోవడం విశేషం. తెలంగాణలోని 950 మంది తహసీల్దారులలో వీరు మాత్రమే రాష్ట్ర స్థాయి అవార్డును అందుకోవడం జరిగింది. అలాగే గవర్నర్ నుండి 2020 మరియు 2025 సంవత్సరంలో కూడా రెండు మార్లు అందుకని ముందు వరుసలో ఉన్నారు. వీటితోపాటు జిల్లాలోని కలెక్టర్‌ల నుండి 20 మార్లకు పైగా అవార్డులను తీసుకున్నారు. వారి జీవిత కాలంలో మొత్తం 38 సార్లు రక్తదానం చేశారు.** కొన్ని సార్లు ప్రతి సంవత్సరం మూడు సార్లు రక్తదానం చేసేవారు.

## అనాధ పిల్లల సాందీపని ఆవాసంలో....

రెవెన్యూ శాఖలో వివిధ విభాగాలలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలను కూడా తన కింది స్థాయి నుండి తహసిల్దార్ హోదా వరకు నిర్వర్తించారు మన తాసిల్దార్ బక్క శ్రీనివాసులు. అనాధలకు ఆశ్రయం కల్పించే ఒక గొప్ప సామాజిక కార్యక్రమంలో 2011 నుండి భాగస్వాములయ్యారు. ఈ మేరకు పాలమూరులోని ఆర్‌టివో ఆఫీసు ఎదురుగా గల సాందీపని అనాధ ఆశ్రమంలోని పిల్లలకు గత 15 ఏళ్లుగా తన శక్తి మేరకు పనిచేస్తూ సేవలందిస్తున్నారు. ప్రధానంగా అనాధల ఆశ్రమానికి సంబంధించి అవసరమైన విరాళా సేకరణను ఉద్యోగుల నుండి, వ్యాపార వర్గాల నుండి తనకు తెలిసిన వారి నుండి సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తుల నుండి రెగ్యులర్‌గా సేకరించి ఆశ్రమానికి సమకూర్చి పిల్లల యోగక్షేమాలలో భాగ స్వాములయ్యారు. వీరు ఈ సంస్థలో చేరిన నాడు 30 మంది ఉండగా ఈనాడు వందమంది వరకు ఉన్నారు. ఈ అనాధ పిల్లల కోసం నిత్యావసరాలైన బట్టలు, సబ్బులు, యూనిఫామ్‌లు తదితరాలను వ్యక్తిగతంగా సమకూర్చడంతో పాటు తన స్నేహితులు, హితులు, సమాజంలో విభిన్న వర్గాలనుండి సేకరించి సాందీపని ఏనుగొండలోని అనాధాశ్రమాలకు కూడా సమకూర్చి శక్తి మేరకు తన వంతు సామాజిక సేవలు అందిస్తున్నారు.

# టీజీవో, ట్రెస్సా నాయకత్వంలో అగ్రభాగాన




టీజీవో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ...



ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు రవీందర్‌రెడ్డి గారితో...



తెలంగాణ ఉద్యోగుల జేఏసీ తరపున అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



2022లో టీజీవో డైరీ ఆవిష్కరణ



తెలంగాణ ఉద్యమంలో భాగంగా నల్లబ్యాడ్జీలతో నిరసన







తెలంగాణ ఉద్యమంలో లంచ్ హవర్‌లో ధర్నా కార్యక్రమ దృశ్యాలు...





ట్రెస్సా డైరీ మరియు ప్రభాకర్ ఎమ్మార్వో పదవీ విరమణ ప్రత్యేక సంచికను కలెక్టర్ శ్రీదేవితో ఆవిష్కరణ



కలెక్టర్ ఉషారాణిచే ట్రెస్సా డైరీ ఆవిష్కరణ



కలెక్టర్ గిరిజాశంకర్ ఐఎఎస్ గారితో ట్రెస్సా కార్యవర్గం



వైజాక్‌లో రెవెన్యూ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న మిత్రులతో..



2012లో అప్పటి కలెక్టర్ పురుషోత్తం రెడ్డి గారితో ట్రెస్సా డైరీ ఆవిష్కరణ



రెవెన్యూ భవన్‌లో తహశీల్దార్లు మరియు రెవెన్యూ శాఖ అన్నీ డివిజన్ల ఉద్యోగులతో

# ట్రెస్సా జిల్లా కార్యదర్శిగా ....

మహబూబ్‌నగర్ జిల్లా ట్రెస్సా జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన తహశీల్దార్ బక్క శ్రీనివాసులు దశాబ్ధాల తరబడిగా పెండింగ్‌లో ఉన్న పరిష్కరింపబడని ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన పలు సీనియారిటీ వివాదాలను సమస్యలను పరిష్కరించడం జరిగింది.ప్రధానంగా జిల్లాలోని కింది స్థాయి నుండి డిప్యూటీ తహశీల్దార్ వరకు పనిచేస్తున్న ఉద్యోగులంతా అంటే జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ రావడానికి 18 ఏళ్లు , సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ తహశీల్దార్ వరకు 10 ఏళ్లు కాలంలో ఒకే ఒక్క పదోన్నతిని తమ పదవీ విరమణ వరకు పొందేవారు.తమ వద్ద పనిచేసిన ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమపైనే అధికారిగా రావడం ఆశ్చర్య చకితులను అన్యాయాన్ని గురిచేసింది.ఈ విషయంలో అన్యాయాన్ని గుర్తించిన వీరు వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.వీరి కృషి ఫలితంగా ఈనాడు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులలో కనీసం ఐదు ఏళ్లకు ఒక పదోన్నతిని అందుకొనేలా రూపకల్పన చేశారు.ఈ మేరకు అటెండర్‌గా చేరిన వారు డిప్యూటీ తహశీల్దార్ పదోన్నతిని, జూనియర్ అసిస్టెంట్‌గా చేరిన వారు తహశీల్దార్ పదోన్నతిని కేవలం 20 సంవత్సరాలలో మూడు ప్రమోషన్లు జనరల్ కేటగిరి వాళ్లకు పొందే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా వీరి నేతృత్వంలో రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించిన సీనియారిటీ పెండింగ్ సమస్యలను పెద్దఎత్తున పరిష్కరించడం జరిగింది. పదోన్నతులతో పాటు జిల్లాలోని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన సర్వీస్ మ్యాటర్స్, ఇంక్రిమెంట్లు, మెడికల్ బిల్లులు తదితర ల్లాంటివి ఒక్కటి కూడా పెండింగ్‌లో లేకుండా పరిష్కరించే వెసులు బాటు ఈనాడు జిల్లాలో కలగడానికి వీరి కృషిఫలితమే కారణం అనడంలో అతిశయోక్తిలేదు. వీరు తీసుకున్న చర్యల ఫలితంగానే రెగ్యులర్‌గా పెండింగ్ లిస్టులు తయారుచేయబడుతూ పదోన్నతులను పొందుతుండటం జరుగుతోంది.అంతేగాక ఉద్యోగులకు సంబంధించి ప్రతీ ఏటా ఒక మెడికల్ క్యాంప్, రెండు రక్తదాన శిబిరాలు వీరు కార్యదర్శిగా పనిచేసిన సమయంలో నిర్వహించబడ్డాయి. వీటితో పాటు ఉద్యోగులకు సంబంధించిన తన దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషిచేశారు. కలెక్టరేట్ ఉద్యోగులకు రిక్రియేషన్, జిమ్, క్యారెమ్స్ వంటివి ఏర్పాటు చేశారు. న్యూ భవనంలో ఉద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. అన్ని వసతులతో కూడిన ఒక అంతస్తు రెవెన్యూ భవనాన్ని నిర్మించారు. కేసీఆర్ ఎంపీ నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది.





# తహశీల్దార్‌గా జిల్లాలో చురుకైన పాత్ర




మంత్రులు శ్రీనివాస్‌గౌడ్ , హరీష్‌రావులతో..



ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలు ఇచ్చిన సందర్భంగా అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తూ..



కోస్గిలో వాలంటరీ ఆర్గనైజ్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత



కోస్గిలో ధాన్యం సేకరణ ప్రారంభిస్తూ..



కోస్గి మండలంలో సంపల్లి గ్రామంలో ఫైర్ యాక్సిడెంట్ ప్రమాద బాధిత కుటుంబానికి పరిహారం అందజేస్తూ..



పతాకావిష్కరణ









తిరుపతిరెడ్డి గారు, కొడంగల్ ఇన్‌ఛార్జి కాడా ప్రత్యేక అధికారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్‌తో శ్రీనివాసులు తహశీల్దార్ కోస్గిలో కల్యాణ చెక్కుల పంపిణీ దృశ్యాలు

## రెవెన్యూ అధికారులతో..



ఎమ్మెల్సీ నాగేశ్వర్‌రావుతో..


డీఆర్‌వో భాస్కర్‌రావు గారితో..


గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో..


రాంకిషన్ జాయింట్ కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులతో..


టీజీవో హన్వాడ మండల తహాశీల్దార్‌గా పనిచేస్తున్న సమయంలో టీజీవో సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం


హనుమంతరావు ఐఏఎస్ ఎండోమెంట్ కమిషనర్ కోస్గి సందర్శన సందర్భంగా

## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, టీజీవోలో రాష్ట్ర నాయకత్వంలో బాధ్యతలు

*సుమారు నాలుగు దశాబ్దాలు రెవెన్యూ శాఖకు వివిధ హోదాల్లో సేవలందించిన తహసిల్దార్ బక్క శ్రీనివాసులు రెవెన్యూ శాఖలోని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, టిజీవోతో పాటు స్టేట్ అసోసియేషన్‌లలో కూడా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి తన నాయకత్వ ప్రతిభను చాటుకున్నారు. ముందుగా వీరు 2000 సంవత్సరం నుండి 2010 వరకు కలెక్టరేట్లో పని చేస్తున్న సమయంలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెస్సా) జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ తదుపరి ఏడేళ్ల పాటు అంటే 2023 ఆగస్టు వరకు టిజీవోకు జిల్లా సెక్రటరీగా కూడా వ్యవహరించారు. ఇకపోతే 2023 ఆగస్టు నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర టీజీవో ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా వ్యవహరిస్తున్నారు.*

## అపారమైన జ్ఞాన సంపన్నుడు...



రెవెన్యూ శాఖపై అపారమైన అవగాహన, రికార్డులపై అసాధారణ పట్టు, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిర్ణయాల్లో నిష్పాక్షికత ఈ లక్షణాలన్నీ కలగలిసిన అరుదైన అధికారి శ్రీ బక్క శ్రీనివాసులు గారు. పాతకాలం తహసీల్దార్లు ఎంత బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో, రికార్డులపై సంపూర్ణ పట్టు కలిగి పనిచేసేవారో... శ్రీ బక్క శ్రీనివాసులు గారిని చూస్తే ఆ విలువలు మళ్లీ గుర్తుకు వస్తాయి. ప్రజలకు న్యాయం చేయడంలో, పరిపాలనలో పారదర్శకత పాటించడంలో ఆయన ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలిచారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ఆనందమయమైన జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నాను.

**ఎస్. శ్రీను, జాయింట్ కలెక్టర్, నారాయణపేట జిల్లా**



అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ..



2006లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారితో..



2007లో ట్రెస్సా రాష్ట్ర కార్యవర్గంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారితో..



మొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు కోస్గి వచ్చిన సందర్భంగా ఆహ్వానం పలుకుతూ

## బాధ్యతాయుతమైన పనితీరుతో అందరి అభిమానాన్ని చూరగొన్నారు

రెవెన్యూ శాఖ లో వివిధ హోదాల్లో అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, బాధ్యతాయుతమైన పనితీరుతో అందరి అభిమానాన్ని చూరగొన్న శ్రీ బక్క శ్రీనివాస్ గారు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2012లో ప్రారంభమైన మా పరిచయం, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం మరియు 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మీరు రిటర్నింగ్ అధికారిగా, అనంతరం డిసెంబర్--2025 వరకు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా మీతో కలిసి పనిచేసిన కాలం ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చింది. ఉద్యోగ జీవితమంతా కష్టపడి పనిచేసే తత్వం, వినయం, క్రమశిక్షణ, నిష్పక్షపాత వైఖరి, ప్రజల పట్ల సేవాభావంతో మీరు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉద్యోగ సంఘ నాయకుడిగా సహోద్యోగుల సంక్షేమం కోసం చేసిన కృషి, వారితో మీరు ఏర్పరచుకున్న ఆత్మీయ అనుబంధం ఎప్పటికీ చిరస్మరణీయమే. మీ సేవలు రెవెన్యూ శాఖకు, సమాజానికి ఆదర్శప్రాయమైనవి. పదవీ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే ముగింపు. మీ సేవాస్ఫూర్తికి, మంచి మనసుకు ఎప్పటికీ విరమణ ఉండదు. మీ పదవీ విరమణ అనంతర జీవితం సంపూర్ణ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఆనందం, ప్రశాంతతతో నిండి, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల మధ్య మరింత విజయవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. శుభాకాంక్షలతో

**జి. లింగ్యా నాయక్, ఐ.ఏ.ఎస్. సెక్రటరీ**

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్**



కలెక్టర్ రోనాల్డ్ రోస్ ఐఎఎస్ గారితో...



రవినాయక్ ఐఏఎస్ గారితో..





కోస్గి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ సిక్తా పట్నాయక్ ఐఎఎస్ గారితో



డాక్టర్ టి.కె.శ్రీదేవి ఐఎఎస్ సీడీఎంఎ గారితో



అప్పటి జాయింట్ కలెక్టర్ ప్రస్తుత సెక్రెటరీ హెల్త్ క్రిస్టినా చొంగ్తు ఐఎఎస్ గారితో..




అప్పటి కలెక్టర్ ఉషారాణి గారితో..



అప్పటి కలెక్టర్ గిరిజాశంకర్ మరియు





కలెక్టర్ పురుషోత్తం రెడ్డి, రోనాల్డ్ రోస్‌లతో..

# సేవలో భేష్

ప్రభుత్వ ఉద్యోగిగా సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకున్న తహసీల్దార్



శ్రీ బక్క శ్రీనివాస్ గారు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. అటవీ శాఖలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ తహసీల్దార్ స్థాయికి చేరుకున్నారు. ఉద్యోగ జీవితంలో ఏ బాధ్యత అప్పగించినా దానిని అత్యంత నిబద్ధతతో, నిజాయితీతో, సమర్థవంతంగా నిర్వహించి ప్రజలతో పాటు సహోద్యోగుల ప్రశంసలు అందుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు టి.ఎన్.జి.ఓ, ట్రెసా మరియు టి.జి.ఓ ఉద్యోగ సంఘాలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం తనదైన శైలిలో విశేషంగా కృషి చేశారు. సామాజిక సేవ పట్ల అంకితభావంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి మానవతా సేవలో విశిష్ట సేవలు అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా పలు అవార్డులు అందుకోవడం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనం. పదవీ విరమణ అనంతరం కూడా సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల మధ్య జీవిస్తూ సమాజ సేవలో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను. శుభాకాంక్షలతో

**లయన్ డాక్టర్ అంబటి నటరాజ్,**
**చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,**
**మహబూబ్‌నగర్ జిల్లా**



అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహుకరిస్తూ..



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహుకరిస్తూ..



ప్రిన్సిపల్ సెక్రటరీ రాణి కుముదిని ఐఎఎస్ , మరియు కలెక్టర్ కోయ శ్రీహర్ష గారితో..



చీఫ్ సెక్రటరీ కోస్గి పర్యటన సందర్భంగా



కలెక్టర్ శ్రీహర్ష గారితో



సిక్తాపట్నాయన్ ఐఎఎస్ ఫైనాన్స్ సెక్రటరీ గారితో



**27-7-2026న డిస్ట్రిక్ట్ లేవెల్ నెగోషియేషన్ కమిటీ ఇండస్ట్రియల్ కార్డియార్ భూ సేకరణ కోసం సమావేశంలో..**

# అవార్డులు- ప్రశంసలు



2017లో కలెక్టర్ రోనాల్డ్‌రోస్ గారితో ప్రశంసా పత్రం అందుకుంటూ..



2024లో నారాయణపేట కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకుంటూ...



కలెక్టర్ మధుసూదన్‌రావు నుండి ప్రశంసా పత్రం అందుకుంటూ..




కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌తో ప్రశంసా పత్రం అందుకుంటూ..




2007లో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారి నుండి ప్రశంసా పత్రం అందుకుంటూ..



2011లో కలెక్టర్ పురుషోత్తం రెడ్డి గారితో మెమోంటోను అందుకుంటూ..

# మూడున్నరేళ్ల హన్వాడ తహశీల్దార్ బాధ్యతల్లో...

తహశీల్దార్ పదోన్నతిని పొందిన బక్క శ్రీనివాసులు తమ మొదటి తహశీల్దార్ బాధ్యతలను హన్వాడలో నిర్వహించారు. ఇక్కడ మూడున్నరేళ్లు పనిచేసిన వీరు తమ పదవీ కాలంలో అప్పటి గౌరవ మంత్రివర్యులు, కలెక్టర్‌ల ఆదేశాలను అమలుపరుస్తూ మండలంలోని ప్రజల పెండింగ్ సమస్యలను పరిష్కరించి సమర్థవంతుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఇందులో భాగంగానే వీరు కోవిడ్ మహమ్మారి ప్రబలిన సమయంలో అప్పటి మంత్రి,కలెక్టర్ ఆదేశాలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జెపిఎన్‌సి ఇంజనీరింగ్ కాలేజీ, ఎదిర ప్రభుత్వ మెడికల్ కాలేజీలో క్వారంటైన్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. కేవలం రెండు రోజుల వ్యవధిలో ఈ రెండు కేంద్రాలలో కోవిడ్ మహమ్మారిని నిరోధించేందుకు గాను రోగులకు అవసరమైన వసతులుతో పాటు కేంద్రంలోని ఉద్యోగులు, సిబ్బందికి అవసరమైన వసతులను సమకూర్చారు. ముఖ్యంగా ఈ రెండు క్వారంటైన్ కేంద్రాలలో బాత్‌రూంల వసతి, 300 లైట్లు, 300 ఫ్యాన్లు, అన్ని రకాల వసతలును యుద్ధప్రాతిపదికన సమకూర్చారు. క్వారంటైన్ కేంద్రంలోని సానిటరీ సిబ్బందికి ఏర్పడిన భయాలను తొలగించారు.ఈ క్వారంటైన్ కేంద్రాలలో వీరు 45 రోజుల పాటు మంత్రి, కలెక్టర్ ఆదేశాలతో వంద శాతం బాధ్యతలు నిర్వహించడం జరిగింది.



ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలు ఇచ్చిన సందర్భంగా అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తూ..

ఇక హన్వాడ మండలంలోని చిన్నదర్పల్లి, హన్వాడ, గొండ్యాల గ్రామాలకు చెందిన రైతులు 30-40 ఏళ్లుగా పట్టా సర్టిఫికెట్‌ల సమస్యను ఎదుర్కొనేవారు. ఈ సమస్యను వీరు ప్రత్యేకంగా పరిష్కరించి రైతులకు సంబంధించిన డిజిటలైజేషన్ చేసి 250 మంది రైతులకు పట్టా పాసుబుక్కులను జారీ చేయడం ప్రత్యేకాంశంగా పేర్కొనవచ్చు.అలాగే మహబూబ్‌నగర్, రూరల్, హన్వాడ ప్రాంతాల్లో ప్రభుత్వ సంస్థలైన స్కూళ్లు, కాలేజీలు, ఆటస్థలాలు, మార్కెట్‌యార్డు, జిమ్, స్టేడియం లాంటి వాటికి అవసరమైన ప్రభుత్వ భూమి కేటాయించటం కలెక్టర్ ఆదేశాలతో సమకూర్చారు. అలాగే దాచకపల్లి అనే గ్రామంలో ట్రైబల్స్ పొజిషన్‌లో ఉండి 40,50 ఏళ్లుగా ఎదుర్కొంటున్న పోడుపట్టా సర్టిఫికెట్‌ల సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యను ఇక్కడి నుండి బదిలీకి 15 రోజుల ముందు మంత్రి,కలెక్టర్ ఆదేశాలతో పరిష్కరించి 2023 జూన్ 15వ తేదీన ట్రైబల్స్‌కు పోడు పట్టా సర్టిఫికెట్‌లను అందజేశారు. అలాగే మండలంలో వీరు బాధ్యతలు చేపట్టిన సమయంలో 15-20 శాతం రెవిన్యూ ఉన్న సమస్యలను0.5 శాతానికి తీసుకువచ్చారు. ఇవి కూడా జిల్లా అధికారుల సమస్యలే కావడం గమనార్హం. అంతేగాక మండలంలోని రవాణా చేస్తున్న 250 ట్రాక్టర్లు, 40 ట్రిప్పర్లను సీజ్ చేశారు. అయితే ఒక్కో ట్రాక్టర్ ఇసుకకు 15-20 వేలు, ట్రిప్పర్ వారి నుండి 50 వేలు రూపాయలు పెనాల్టీని వసూలు చేసి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూర్చారు.అలాగే మండలంలో ఒకే రోజు 15 నాణ్యతలేని ఫిల్టర్ ఇసుక స్ట్రక్చర్‌లను గుర్తించి 7 ఇసుక స్ట్రక్చర్‌లను జెసిబిలతో ధ్వంసం చేయడం జరిగింది. వీటితో పాటు మండలంలో ఓటర్ల జాబితా సవరణను విజయవంతంగా పూర్తిచేశారు.ఈ మండలంలోని ఓటర్లలో 98 శాతం మందికి ఆధార్ లింక్ చేయించి రాష్ట్రంలోనే 2వ స్థానంలో నిలిపారు. పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ ఓటర్స్ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. మండలంలోని ఓటర్లకు అవసరమైన పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ సమస్యను పరిష్కరించి కిలో మీటర్‌లోపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. అదేవిధంగా మండలంలోని

## 500 ఎకరాల భూసేకరణ

ఇండస్ట్రియల్ ఫుడ్ పార్కు యూనిట్ ఏర్పాటుకోసం అవసరమైన 500ఎకరాల భూసేకరణ చేయగా అటవీశాఖ అభ్యంతరంతో ఈనాటికి సమస్య ఇంకా పరిష్కరింపబడలేదు. యూనిట్ కోసం భూసేకరణ చేసి రోడ్లు వెడల్పు చేయడంతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడంతో ఈనాడు రైతుల భూముల ధరలు మూడింతలు పెరిగిపోయాయి. 200పైగా రైతులకు మంచి లాభం వచ్చింది. ఫారెస్టు వారి క్లియరెన్స్ రాకపోవడంతో సమస్య పరిష్కరింపబడలేదు. మండలంలో అన్యాక్రాంతమైన 25 కోట్ల రూపాయల విలువ గల 30 ఎకరాల భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడటం జరిగింది. మండలం కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీసు చుట్టూరా బౌండరీ ఫెన్సింగ్ కడీలు పెట్టి ఏర్పాటుచేసి 300 మొక్కలను నాటారు. మండలంలో కూడా 500 దాకా మొక్కలను నాటడం జరిగింది. మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కలెక్టర్ సహకారంతో హన్వాడలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది.

## ఇబ్రహీంబాద్‌లో అర్హులైన వారికి పట్టాలు

ఇబ్రహీంబాద్‌లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాల సమస్యను ఎదుర్కొంటున్న లబ్ధిదారులు 90 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను ఇచ్చారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పాలమూరు శిల్పకళా వేదికలో నిర్వహించిన ఉత్సవాల్లో వీరికి ఇండ్ల స్థలాల పట్టాలను అందించారు. మండలంలోని అక్రిడేషన్ పొందిన విలేకరులు 20 ఏండ్ల క్రితం పట్టా పొందినా పొజిషన్ చూయిం చలేదు.దీంతోవారు ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాల పొజిషన్ సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు వారికి పట్టా ప్రకారం స్థలాలు హద్దులు ఏర్పాటుచేసారు.


Jay Somnath
21-12-2025
WAY TO
SHOE HOUSE

# మూడేళ్లు కోస్గి తహశీల్దార్ బాధ్యతలలో ..

తెలంగాణ రెండవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం, పదవీ విరమణకు చివరిదైన నారాయణపేట జిల్లా కోస్గి తహశీల్దార్‌గా బక్క శ్రీనివాసులు బాధ్యతలు నిర్వహించి తహశీల్దార్‌గా కూడా మదేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం అందులోను ప్రధానమైనది కావడంతో ఇక్కడ బాధ్యతల నిర్వహణ ఎంతో విశిష్టంగా మారింది. కోస్గిలో బాధ్యతల నిర్వహణ కత్తిమీద సాములాంటిది. నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుంది. ప్రతీ నెల సమీక్షలతో పాటు కేంద్రాలను పర్యవేక్షణ చేశారు. రేషన్‌కార్డులను జారీచేయడంతో పాటు రైతులకు సంబంధించి కొత్త భూములు, కొనుగోలు చేసిన భూముల మార్పులు, చేర్పుల సమస్యను పకడ్బందీగా పూర్తిచేశారు. వీరి నేతృత్వంలో 6078 రిజిస్ట్రేషన్లు జరిగాయి. సాదాబైనామాలు అన్నింటిని క్లియర్ చేశారు. పొజిషన్‌లలో ఉన్న రైతుల సాదాపేపర్ల దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. హైకోర్టు ద్వారా మదు విలువైన ప్రభుత్వ భూములను కాపాడారు. ఉద్యోగులకు సంబంధించి సర్వీస్ మ్యాటర్లలో ఎలాంటి పెండింగ్



**తిరుపతిరెడ్డి గారు, కొడంగల్ ఇన్‌ఛార్జి కాడా ప్రత్యేక అధికారి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌తో శ్రీనివాసులు తహశీల్దార్ కోస్గిలో కల్యాణ చెక్కుల పంపిణీ దృశ్యాలు**

రెండు జిల్లాల కలెక్టర్ల ఈ మండలంపై ఉంటుంది. అదే సమయంలో ముఖ్యమంత్రి కూడా అధికారులతో కలిసి సమీక్షలు జరుపడం చేస్తారు. ఈ మేరకు వీరు కోస్గి తహశీల్దార్‌గా తమ పదవీ కాలంలో భూభారతి లో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్‌ను పూర్తిచేసి పాసుబుక్కులను జారీ చేశారు. ఇక్కడ దాదాపు 5000కు పైగా పాసుబుక్కులను జారీచేశారు. పెండింగ్‌లో ఉన్న 319 నాలా మ్యూటేషన్ సమస్యలను పరిష్కరించారు. కోర్టు కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. మండలంలో11 వరి కొనుగోలు లేకుండా చర్యలు తీసుకున్నారు. రికార్డు అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ల నియామకాలు జరిపించారు. మండలంలో 1534 ఎకరాల ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో పెట్టారు. వక్ఫ్,దేవాదాయ భూములకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకున్నారు. సుమారు 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కోస్గి మండలంలో కాపాడటం జరిగింది. కొన్నింటికి కడీలు పాతడం, పెన్సింగ్‌లు ఏర్పాటుచేయడం జరిగింది. వివిధ 4 ప్రాంతాల్లో 45 ఎకరాలు ఉండగా గుర్తించి ఆక్రమణదారుల నుండి కాపాడారు. సర్వే సంబంధిత సమస్యలు తప్ప అన్ని రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరిగింది.

కోస్గి మండలంలో.. అసెంబ్లీ ఎన్నిక సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ నుండ నారాయణపేట జిల్లా కోస్గి మండలానికి బదిలీపై వచ్చారు. 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా విజయవంతంగా విధులు నిర్వర్తించారు. అలాగే 2024 మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోను ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించారు. వీటితో పాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎసఐఆర్ ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇచ్చి ఈపిఎఫ్ స్లిప్పులను పంపిణీ చేశారు. అయితే పది రోజుల సమయాన్ని కమిషన్ పెంచడంతో ప్రతీ రోజు 2 గంటలకు ఒకసారి బిఎల్‌వోల నివేదికలు, రిపోర్టులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్రమం తప్పకుండా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేవారు. తమ మండలంలోని బిఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లో రెగ్యులర్‌గా టెలికాన్ఫరెన్స్, గూగుల్ మీట్‌లను ఇన్‌టైంలో నిర్వహించి ప్రక్రియ పూర్తిచేసే చర్యలు తీసుకున్నారు. జనాభా గణన మండల సెన్సెస్ అధికారిగా వంద శాతం మొదటి దశలోనే పూర్తి చేశారు.

## భూసేకరణ

కోస్గి మండంలలో వీరి నేతృత్వంలో భూసేకరణ పనులు కూడా పెద్ద ఎత్తున జరిగాయి. ప్రధానంగా కోస్గి నుండి బుద్వేల్ రేడియల్ రోడ్డు 81 కి.మీ వరకు అవసరమైన భూమిని నాచారంలో 46 ఎకరాలు,తోగాపూర్‌లో 67 ఎకరాలు సేకరించడం జరిగింది. ఇండస్ట్రియల్ కారిడార్ కోసం తోగాపూర్ గ్రామంలో 385 ఎకరాలు ప్రభుత్వ భూమిని సేకరించారు. అలాగే ప్రస్తుత ఎంఎన్‌కెఎలఐఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం దాదాపు 10 గ్రామాల్లో 200 ఎకరాల్లో భూసేకరణ ప్రక్రియ కొనసాగుచున్నది.

## ఇసుక తరలింపును అరికట్టడం

కోస్గి మండలంలో ఇసుక తరలింపు తహశీల్దార్ బక్క శ్రీనివాసులు పెద్ద ఎత్తున అరికట్టే చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు మండలంలో ఒకే రోజు 150 ట్రాక్టర్లను పట్టుకొని తగిన జరిమానా విధించి ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయాన్ని సమకూర్చారు. అలాగే మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక సరఫరా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇసుక పర్మిట్లు లబ్ధిదారులకు జారీచేసి ఇబ్బందులు కలుగుకుండా పర్యవేక్షించారు.



## కోస్గి తహసీల్దార్‌కు ప్రశంసా పురస్కారం



నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం తహసీల్దార్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అయి బక్కా శ్రీనివాసులుకు అంకిత భావంతో చేసిన ప్రజా సేవ, పారదర్శక పరిపాలన మరియు పౌర కేంద్రీకృత పాలనకు గాను, **'సొసైటీ ఫర్ క్రూసేడ్ ఎగైనెస్ట్ కరప్షన్'** సంస్థ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకుని సత్కరించబడ్డారు. ఈ సొసైటీ ఉపాధ్యక్షుడు జి. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం. పురుషోత్తం, సంయుక్త కార్యదర్శి ఎం. రాజేష్ హాజరైన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రభుత్వ సేవలను సకాలంలో అందించడం, అధికారిక ఉత్తర్వులను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజా సమస్యల పట్ల చురుకైన వైఖరిని అవలంబించడం వంటి అంశాలలో శ్రీనివాసులు కృషి చేస్తున్నారని సంస్థ ప్రశంసించింది. భూమి మరియు రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంలో, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మెరుగుపరచడంలో ఆయన చేసిన కృషిని సొసైటీ ప్రతినిధులు ప్రముఖంగా ప్రస్తావించారు. అత్యవసర పరిస్థితులలో త్వరితగతిన చర్యలు తీసుకునేలా చూడటం. అతని ప్రయత్నాలు పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచాయని మరియు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేశాయని వారు పేర్కొన్నారు. ఈ గౌరవాన్ని అందుకున్న శ్రీనివాసులు సొసైటీకి కృతజ్ఞతలు తెలుపుతూ, కోస్గి మండల ప్రజలకు నిజాయితీ, నిష్పక్షపాతం మరియు సమర్థతతో సేవ చేస్తానని తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. మండలంలో ప్రజావాణి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించారు. ముఖ్యమంత్రి,కలెక్టర్ పర్యటనల సందర్భంగా ఎలాంటి అవాంతరాలు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. తన దగ్గరికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించడం ఆయన నైజం. నైతిక పాలన, అవినీతి రహిత ప్రజా పరిపాలనను ప్రోత్సహించడమే ఈ గుర్తింపు లక్ష్యమని సొసైటీ పేర్కొంది.

## నిజాయితీ కలిగిన మంచి మనిషి

బక్క శ్రీనివాస్‌తో నాకు డిఆర్‌వో గా ఉన్నప్పటి నుండి పరిచయం. తాను కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా ఉండేవాడు. యనియన్‌లో లీడర్‌గా ఉండి ఏ పని అప్పజెప్పినా చాలా డెడికేట్‌గా షార్ప్‌గా చేసేవాడు. పని అయ్యే దాకా విశ్రమించే వాడు కాదు. అధికారికి చాలా భరోసా, ఉపశమనము, నమ్మకం. యనియన్ లీడర్‌గా ఉన్నప్పటికి



మిగితా ఉద్యోగుల కన్నా ఎక్కువ కష్టపడే వారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అంతే నిబద్ధతతో పనిచేసేవారు. పనిలో బాధ్యత, ఉద్యోగుల సమస్యల పట్ల నిబద్ధత చాలా అరుదైన లక్షణం. ఇక ప్రజాసమస్యల పట్ల సానుభూమి, తోటి ఉద్యోగులతో సంఘీ భావము, నిజాయితీ కలిగిన మంచి మనిషి. నాలుగున్నర సంవత్సరాల నా ఉద్యోగ జీవితము తరువాత కూడా వ్యక్తిగతంగా మా ఇరువురి మధ్య అనుబంధం కొనసాగతున్నది. మంచి అధికారిగా, మంచి నాయకుడిగా మంచి కుటుంబ పెద్దగా పేరు తెచ్చుకున్న శ్రీనివాస్‌కు మన:స్ఫూర్తిగా అభినందనలు మరియు కొత్త జీవితములో ఉన్నతిని కోరుకుంటూ

**రాంకిషన్, పూర్వ సంయుక్త కలెక్టర్, మహబూబ్‌నగర్**

## పరోపకారి, సహృదయుడు



శ్రీ బక్క శ్రీనివాస్ గారు నాకు చాలా మంచి స్నేహితుడు. పరోపకారి, విధినిర్వహణను పాజిటివ్ దృక్పథంతో నిర్వర్తించారు. ఏపని అప్పజెప్పినా గ్యారంటీగా చేసి చూపించే మనస్తత్వం కలిగినవారు. నేను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌లో సంఘ బాధ్యతలు నిర్వహించినప్పుడు ఉద్యోగుల సాధక బాధకాల విషయంలో అనేక వ్యయప్రయాసలను ఎదుర్కొని గ్రామ సేవకుని నుండి డిప్యూటీ కలెక్టర్ హోదా వరకు ఉన్న ప్రతీ ఉద్యోగికి సేవాసహకారాలు అందించారు. ఉద్యోగులకు సంబంధించిన సీనియారిటీ విషయంలో అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సీనియారిటీని పూర్తి చేయడంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పూర్తిచేయుటలో నాకు ఎంతగానో సహకరించాడు. మంచికి మారు పేరు బక్క శ్రీనివాస్‌గారు. అతడు నాకు స్నేహితుడు కావడం నేను చేసుకున్న అదృష్టం. ఇదియును గాక సమాజ సేవ చేయటంలో ముందు చేయి కలిగినవాడు. ఒక్క మాటలో చెప్పాలంటే బక్క శ్రీనివాస్‌గారు మృదుబాషి, సహృదయుడు, చాలా మంచివాడు, నాకు ఎంతో ప్రియమైనవాడు. వారికి మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. **బి.ప్రభాకర్ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ అధ్యక్షులు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్.**

## గొప్ప మానవతావాది...



శ్రీ బక్క శ్రీనివాసులు గారు నా చిన్ననాటి స్నేహితుడు, పదో తరగతి వరకు నా సహపాఠి. బాల్యం నుంచే ఆయనలోని సేవాభావం, మానవత్వం, స్నేహశీలత నన్నెప్పుడూ ఆకట్టుకున్నాయి. రెవెన్యూ శాఖలో నిజాయితీ, నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. సహాయం కోరిన ప్రతి ఒక్కరికీ తన వంతు చేయాలనే తపన ఆయన వ్యక్తిత్వానికి ప్రతీక. ఆయన పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఆయురారోగ్యాలు, ఆనందం, ప్రశాంతతతో కూడిన సుఖమయమైన జీవితం గడపాలని కోరుకుంటున్నాను.

**రామ్ మోహన్ రావు, చీఫ్ ఇంజనీర్**
**పి.ఆర్. ఇంజినీరింగ్ శాఖ, తెలంగాణ ప్రభుత్వం**

## ఉద్యమ సహచరుడు బక్క శ్రీనివాస్...



నిగర్వి, మృదుస్వభావి, ఉద్యోగుల పట్ల అంకితభావం, ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగిన శ్రీ బక్క శ్రీనివాసులు గారు మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ, ఉద్యోగ సంఘాల బలోపేతంలోనూ విశేష పాత్ర పోషించారు. రెవెన్యూ శాఖలో తనదైన ముద్ర వేసి, ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించిన ఆయన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. శుభాకాంక్షలతో

**కంచిరాజు రామకృష్ణ రావు, మాజీ అధ్యక్షులు,**
**టి.ఎన్.జి.ఓస్ యూనియన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా**

## సేవాతత్పరుడు తహశీల్దార్ శ్రీను



సచ్చీలుడు, సేవాతత్పరుడు, నిగర్వి, నిష్కలంకుడు, అవినీతి రహితుడైన మా మిత్రుడు తహశీల్దార్ బక్క శ్రీనివాసులు గార్కి పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి భావిజీవితం ఆనందంగా సంతోషంగా విరాజిల్లాలని భగవంతున్ని కోరుకుంటున్నాను, **జి.రాజశేఖర్ రిటైర్డ్ టెక్నికల్ డైరెక్టర్**

## ప్రజాసేవకు ప్రతీక... నిజాయితీకి చిరునామా...

తహసీల్దార్ శ్రీ బక్క శ్రీనివాసులు గారికి పదవీ విరమణ శుభాకాంక్షలు ప్రజాసేవను పరమావధిగా భావించి, తహసీల్దార్‌గా తన విధులను అత్యంత బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా, నిజాయితీతో నిర్వర్తించిన శ్రీ బక్క శ్రీనివాసులు (శ్రీను) గారు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఉద్యోగ జీవితమంతా ప్రజల సమస్యల పరిష్కారానికే అంకితభావంతో పనిచేసిన ఆయన, తన కార్యదీక్ష, మానవతా దృక్పథం, స్నేహశీలత, సేవాతత్పరతతో ప్రజల మన్ననలు పొందారు. తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సాధ్యమైనంత మేరకు సహాయం చేయాలనే తపనతో విధులు నిర్వర్తించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమే ముగింపు. సేవాభావానికి, మంచి మనసుకు, నిజాయితీకి మాత్రం ఎప్పటికీ విరమణ ఉండదు. నీలాంటి ఆదర్శ అధికారుల సేవలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. మీ పదవీ విరమణ అనంతర జీవితం సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం, ఆయురారోగ్యాలు, ప్రశాంతతతో పాటు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాల నడుమ సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము. “నీ నిజాయితీ నీకు గౌరవాన్ని తెచ్చింది... నీ మంచితనం నిన్ను అందరి మనిషిగా నిలబెట్టింది.” శు భాకాంక్షలతో,

**విజయ్ చవ్వ, ఎం.బి.ఏ. ఎన్ఆర్ఐ -- అమెరికా**



# పదవీ విరమణ శుభాకాంక్షలు



**శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి**

**తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా**

అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న శ్రీ బక్క శ్రీనివాసులు గారికి ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ...



**శ్రీమతి శ్రీ పుపల్లివేణుగోపాల్ -అన్నపూర్ణ, కోస్గి**

# పదవీ విరమణ శుభాకాంక్షలు



## శ్రీమతి & శ్రీ బక్క శ్రీనివాసులు- సత్యలక్ష్మి

తహశీల్దార్, కోస్గి, నారాయణపేట జిల్లా

అటవీ, రెవెన్యూ శాఖలో 39 వసంతాలు అంకితభావంతో సేవలందించి ఉత్తమ అధికారిగా పలువురి ప్రశంసలు అందుకొని తహశీల్దార్‌గా పదవీ విరమణ చేయుచున్న **శ్రీ బక్క శ్రీనివాసులు గారికి** ఇవే మా హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు. వారి శేషజీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షిస్తూ...



**బొల్లం బాలక్రిష్ణా రెడ్డి**

మాజీ ఎంపీటీసీ, ముస్రిఫా, కోస్గి మండలం



**బొల్లం బాలవర్ధన్‌రెడ్డి**

పీఏసీఎస్ డైరెక్టర్ , ముస్రిఫా, కోస్గి మం॥

Printed and Published by K.Bhasker Rao on behalf of Sreeja Sree Publications, K.Bhasker Rao and Printed at Shreya Sree Printers, H.No: 1-3-129, Rajendra Nagar, Mahabubnagar, T.S. - 509001., and published at H.No: 1-3-129, Rajendra Nagar, Mahabubnagar, T.S.- 509001. Editor : K.Bhasker Rao. Cell: 9848997085. RNI NO.APTEL/2006/18472